# గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

కాణిపాకం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



కాణిపాకం దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాల చివరిరోజు ఆదివారం రాత్రి గణనాధునికి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. తెప్పోత్సవం అనంతరం స్వామి వారికి గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించారు. సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులకు తిరిగి గ్రామోత్సవంను నిర్వహించారు. పల్లకిపై పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఉభయదారులు, వివిధప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ల ప్రస్థానం

వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

# టిల్ ప్రమాద మృతుల కుటుంబీకుల జిల్లా కలెక్టర్ సమావేశం

## న పరిహారం, ఇతర సహకారం వివరాల వెల్లడి

## న ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా



మృతుల కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జిల్లా కలెక్టర్, శ్రీసిటీ డైరెక్టర్, జిల్లా ఎస్పీ

సత్యవేడు, అక్టోబరు 5 ప్రభాతవార్త:

ఈ నెల 3వ తేదీ శ్రీసిటీలోని టిల్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ ప్రమాద ఘటన మృతుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సోమవారం సాయంత్రం శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, టిల్ హెల్త్ కేర్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ కపిల్ ఝూవెర్ సమక్షంలో ఆయన బాధిత కుటుంబీకులను పరామర్శించడంతో పాటు వారికి అందించనున్న ఆర్థిక పరిహారం, ఇతర సహాయ సహకారాలను వివరిస్తూ అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టిల్ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ఇందులో ప్రతి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా కంపెనీ రెండు రోజుల వ్యవధిలో 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తారన్నారు. ప్రమాద బీమా పాలసీ కిందవచ్చే మొత్తం పరిహారాన్ని కూడా త్వరితగతిన కంపెనీ అందజేస్తుందని చెప్పారు. ఇంకా ఆయా కుటుంబాల్లో అర్హులైన వారికి విద్య, ఉపాధితోపాటు అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు సహకారం అందించడంతో టిల్ హెల్త్‌కేర్, శ్రీసిటీ యాజమాన్యంచూపిన చొరవను ఆయ నప్రశంసించారు. అలాగే ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీస్కుంటామని, ఇందులో భాగంగా శ్రీసిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా బాధితులకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో కలిపి తన్నీరు వాసు కుటుంబానికి రూ.78,56,278, కె.చిన్న మస్తాన్ కుటుంబానికిరూ.72,72,234, గౌరబ్ రాయ్‌కుటుంబానికి రూ.76,98,345, రమేష్ నటరాజ్ కుటుంబానికి రూ.61,50,178, మోహన్‌రాజ్ కుటుంబానికి రూ.65,25,235 పరిహారంగా దక్కనుందని వెల్లడించి, వివరాల పత్రాలను అందజేశారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టిల్ ఘటన అత్యంత బాధాకరమన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రసన్నారెడ్డి, బాధిత కుటుంబాల్లోపిల్లలకు విద్య, అర్హులైన వారికి ఉద్యోగంతో పాటు అన్ని విధాలా వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు ఆడిట్ కూడా చేపట్టి శ్రీసిటీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు మెరుగు చేస్తామని తెలిపారు.

# కలసికట్టుగా మలివిడత బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం



## -భక్తుల సౌకర్యాలలో రాజీపడొద్దు

## -మూలవిరాట్టు దర్శనం, వాహనసేవల వీక్షణం చక్కగా ఉండాలి

## -అధికారులతో టిటిడి ఈఓ రవిచంద్ర

తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:

మనమందరం కలసికట్టుగా పనిచేసి దేవదేవుని నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర కోరారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీపడొద్దని, అశేషభక్తులకు మూలవిరాట్టు దర్శనంతోబాటు మాఢవీధుల్లో వాహనసేవలవీక్షణంకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఇక వారం రోజుల గడువు మాత్ర మే ఉన్నందున టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపుఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరి ఇతర ఉన్నతా ధికారులతో కలిసి వివిధ విభాగాల ఏర్పాట్లపై సోమవారం అన్నమయ్య భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, ఎస్పి లంకెల సుబ్బారాయుడు, టిటిడి జేఈఓలు డాక్టర్ ఎ.శరత్,ప్రభల గోపీనాథ్, సివిఎస్ఓ మురళీకృష్ణ ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి ,ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈఓ రవిచంద్ర మాట్లాడుతూ తొమ్మిది రోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలను భక్తులకు అనుకూల్లంగా, ప్రశాంత వాతావరణంలో శ్రీవారి దర్శనం కల్పించేలా పటిష్టమైన ఏర్పాట్లతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇదే సమన్వయ స్ఫూర్తిని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లోనూ కొనసాగించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.గతంతో పోలిస్తే సుమారు 25 నుండి 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లుఈఓ తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకుని, వాహన సేవలను వీక్షి స్తూ ఆధ్యాత్మిక అనుభూతిని పొందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఈఓ సూచించారు.

# సిఇసి జ్ఞానేశ్వర్ సత్వరం రాజీనామా చేయాలి

## - కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

చిత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేశ్వర్ ఏకపక్షంగా రాజ్యాంగానికి విరుద్ధంగా దేశంలో 13 కోట్ల ఓటర్లను అక్రమంగా తొలగించడం దారుణమని, కోట్లాది ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న చీఫ్ ఎలక్షన్ కమీషనర్ సత్వరం రాజీనామా చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. చీఫ్ ఎలక్షన్ కమీషనర్ ఏకపక్షంగా ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఎస్ నాగరాజు, గంగరాజులు మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్‌లో ముగ్గురు సభ్యులు వుంటే మెజార్టీ సభ్యులు సర్ ప్రక్రియను వ్యతిరేకించినప్పటికీ చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేశ్వర్ ఏకపక్షంగా దేశంలోని కోట్లాది మంది ఓటర్లను ఇబ్బంది కల్గిస్తున్నారని ధ్వజమెత్తారు. స్వతంత్ర్య సంస్థగా వున్న సిఇసి కేంద్రంలోని ప్రధాని మోడి ప్రభుత్వం ఏది చెబితే అది చేస్తూ హోంశాఖ మంత్రి అమిత్‌షాకు వత్తాసు పలుకుతూ ఎలక్షన్ కమీషన్‌ను ప్రజల్లో చులకన చేశారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తిని ప్రధాని మోడీ ప్రభుత్వం విధుల నుండి తప్పించకుండా మీనమేషాలు లెక్కించడం దారుణమన్నారు. చేసిన తప్పుడు బయటపడ్డ తరువాత ప్రస్తుతం కొన్ని మార్పులు చేశామని చెప్పడం సరికాదన్నారు. మొదట ఎలాంటి తప్పు చేయలేదని బుకాయించిన వీరు ఇప్పుడు కొన్ని మార్పులు చేశారంటే తప్పు చేసినట్లు కాదా! అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా సిఇసి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలని పోరాటాలు జరుగుతుంటే సమస్యను పరిష్కరించకుండా జరుగుతున్న పోరాటాలకు ఎలా అణచివేయాలని పోలీసుల ద్వారా చర్యలు తీసుకోవడం





మరింత దారుణమన్నారు. దేశంలో ప్రధాని మోడి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత రావడం, ఎన్నికల్లో అడ్డదార్లలో గెలుస్తూ వస్తున్న వీరు ఏకంగా ఎలక్షన్ కమీషన్‌ను ఉపయోగించుకుని వారికి వ్యతిరేకమైన ఓట్లను తొలగించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. వారు ఏది చెబితే అదే అని తల ఊపే సిఇసిని సత్వరం తొలగించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి వుంటుందని వామపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్ర, గిరిధర్‌గుప్తా, ఓబుల్‌రాజు, నాయకులు సందీప్, ఉమాపతి, ప్రతాప్, సిపిఐ నాయకులు దాసరి చంద్ర, విజయగౌరి, రమాదేవి, విజయకుమార్, రఘు, మణి తదితరులు పాల్గొన్నారు.

# యువత అంతరిక్ష రంగంపై అవగాహన పెంచుకోవాలి

## - ప్రొఫెసర్ సుదర్శన్ రావు

సూళ్లూరుపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:





యువత అంతరిక్ష రంగంపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరా లను అధిరోహించేందుకు మార్గం సుగమం అవుతుందని జేఎన్టీయ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్‌రావు అన్నారు. సోమవారం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీ హరికోటలోని కీపాకం బ్రహ్మ ప్రకాష్ హాల్లో నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇస్రో అధికారులు శాస్త్రవేత్తలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతరిక్ష వారోత్సవాల టీజర్, బ్రోచర్-2026ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షం రంగంలో భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో సాధిస్తున్న విజయాలు భారతదేశనికే ఎంతో గర్వకారణమని అన్నారు. శ్రీహరికోట నుంచి జరుగుతున్న ప్రయోగాలు భారతదేశ శాస్త్రీయ, సాంకేతిక శక్తిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెంచు కొని వాటిని గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన షార్ డైరెక్టర్ ఎస్.ముత్తు చెళియన్ మాట్లాడుతూ అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకురాకెట్ రివల్యూషన్ అనే ఇతివృత్తంతో తమిళనాడు, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎమ్ పి సిడిప్యూటీ డైరెక్టర్‌ఎం. ప్రసాద్, ఎంఎస్‌ఎ డిప్యూటీ డైరెక్టర్ పి. గోపికృష్ణ, ఆర్ఓ డిప్యూటీ డైరెక్టర్ పి. సునీల్, ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల చైర్మన్ ఎస్‌ఎం పిసి జనరల్ మేనేజర్ ఏ బాల మురళి ఇతర శాస్త్రవేత్తలు, ఇస్రో అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 378 అర్జీలు..

## జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు..

..తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిరక్ష ్యల్గ వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్‌ఎల్‌ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్‌ఎస్ లో వచ్చు అర్జీలపై నిరక్ష ్యల్గ వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, శివశంకర్ నాయక్, నాగార్జున, రామాంజణమ్మ లతో కలసి జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. అర్జీల పై దృష్టిపెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం

కాణిపాకం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో గత నెల 14 నుండి ఈనెల 4 వరకు జరిగిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించ డానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అభినంద నలు తెలియజేస్తూ దేవస్థాన పాలక మండలి ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించింది. కాణిపాకం దేవస్థానం పాలకమండలి సమావేశం సోమవారం స్థానిక ఈఓ కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి ఛైర్మన్ మణి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతంగా నిర్వహణ ప్రధాన అజెండాగా పాలకమండలిలో చర్చించారు. ఈ పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఛైర్మన్ వి.మణినాయుడు, ఈవో పెంచల కిషోర్‌లు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. ఈసందర్భంగా గత నెల 14 నుండి అక్టోబర్ 4 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్‌డూడి, స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌ల సహకారంపై ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తూ సమావేశంలో తీర్మానించినట్లు వారు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు ప్రసాద్, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, ట్రస్ట్ బోర్డు సభ్యులు నాగరాజులు నాయుడు, నరేష్, శివప్రసాద్, కత్తి సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సతీష్, చంద్రకళ, వసంతమ్మ, పద్మలత,కృష్ణవేణి,శ్రీవాణి, వసంతమ్మ,సంద్యారాణి,కెఎస్.అనుసూయమ్మ,రాజ్యలక్ష్మీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం

చిత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను వేగంగా, పారదర్శకంగా, నిబంధనల మేరకు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశ భవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మోహన్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలు సత్వరం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిబంధనల మేరకు గడువులోపు సమస్యలను పరిష్కరించాలన్నారు.

# యువకుడు ఆత్మహత్య

చిత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

యాదమరి మండలం బండివాండ్లవూరు గ్రామంలో ప్రేమించి యువతితో వివాహం జరుగలేదన మనస్థాపం చెందిన యువకుడు ఆదివారం రాత్రి ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం విధులకు వెళ్ళి తిరిగి వచ్చిన బండివాండ్లవూరు గ్రామంకు చెందిన ఆర్.సూర్య(26) ఇంట్లోనే ఉరి వేసుకుని ఆదివారం రాత్రి మృతి చెందాడు. వివరాలిలా వున్నాయి. బండివాండ్లవూరు గ్రామంకు చెందిన సూర్య ఆమూల్ డైరీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆర్.సూర్య గతంలో ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఆ యువతిని అతను పెళ్ళి చేసుకోకపోడంతో ఇదే విషయంను పలుమార్లు కుటుంబసభ్యులతో చెప్పి మధనపడేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఇంటికి వచ్చిన సూర్య సోమవారం ఉదయం నిద్రలేవకపోవడంతో ఉదయం 11 గంటల సమయంలో సూర్య అమ్మమ్మ నాగమ్మ అతన్ని నిద్రలేపడానికి వెళ్ళి చూసింది. అతను తలుపు తీయకపోవడంతో కిటికీ నుండి చూడగా ఇంటి సిమెంటు షీటు పైకప్పుకు అమర్చిన ఇనుప పైపుకు ఉరి వేసుకుని కన్పించాడు. చుట్టుప్రక్కల వారిని పిలవడంతో వారు వచ్చి తలుపులు తెరిచి చూస్తే అప్పటికే సూర్య మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయంను బెంగళూరులో వున్న మృతుడు సూర్య తండ్రికి సమాచారం అందడంతో ఆయన వచ్చి యాదమరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యాదమరి ఎస్ఐ ఈశ్వరయ్య సంఘటనా స్థలం చేరుకుని సూర్య మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైనికుడి మృతికి గ్రామంలో విషాదం

చిన్నగొట్టిగల్లు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



చిన్నగొట్టిగల్లు మండలం టి.కుమ్మరపల్లికి చెందిన ఆర్మీ జవాన్ రెడ్డి బాషా (32) అనారోగ్యంతో మృతి చెందారు. ఢిల్లీలోని ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. రెడ్డి బాషా మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు అలు ముకున్నాయి. ఆర్మీ అధికారులు సోమవారం రాత్రి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురానున్నారు. మంగళవారం సైనిక అధికారుల ఆధ్వర్యంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి శిక్ష

రేణిగుంట అక్టోబర్ 5 ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో నిందితుడికి తిరుపతి ప్రత్యేక జేఎస్సీఎం కోర్టు 21 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. రహదారి భద్రతా నిబంధనలను ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడిపితే పాల్పడితే చర్యలు తప్పవని ఈ తీర్పు స్పష్టం చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో రూరల్ సీఐ మంజునాథరెడ్డి గాజులమండ్యం ఎస్సై హరీష తమ సిబ్బందితో గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతున్న కేసు నమోదు అయింది. కేసులో రేణిగుంట మండలం పద్మానగర్‌కు చెందిన బుజ్జిపల్లి రామాంజనేయులు (45) కోర్టు ఎదుట హాజరై నేరాన్ని అంగీకరించారు. దీంతో మోటార్ వెహికల్స్ యాక్ట్‌లోని సంబంధిత సెక్షన్ కింద న్యాయస్థానం ఆయనను దోషిగా నిర్ధారించింది.ఈ మేరకు అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 25 వరకు 21 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమే కాకుండా డ్రైవర్‌తో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సంయుక్తంగా తెలిపారు. తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారని, నిబంధనలు ఉల్లంఘించే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సోమశిల-స్వర్ణముఖి లింకు కాలువకు భూసేకరణ లొల్లి

## -జిల్లా కలెక్టర్‌ను కలసిన శ్రీకాళహస్తి రైతులు

శ్రీకాళహస్తి రూరల్,అక్టోబర్ 5 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే సోమశిల-స్వర్ణముఖి లింక్‌కాలువకు ఏళ్ళ తరబడి భూ సమస్యతో లొల్లి పెడుతున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. శ్రీకాళహస్తి మండలంలోని ఏడు చెరువులకు సాగునీరందించి సుమారు లక్ష ఎకరాలకు సస్యశ్యామలం చేసే కాలువకు నిర్లక్ష్యం గ్రహణం పట్టుకుందని రైతులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మెట్ట ప్రాంత రైతులకు సాగు జలాలతో పాటు మంచినీటిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నాడు మంత్రిగా ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎంతో కృషి చేసి ఈ కాలును రూపకల్పన చేసి ప్రభుత్వం నుంచి ఆమోదం సాధించారన్నారు. అయితే కాలువ నిర్మాణం అటవీశాఖ భూములు 48 హెక్టార్లకు సంబంధించిన ఉమ్మడి చిత్తూరుజిల్లా బైరెడ్డి పల్లి మండలంలోని కైకలూరు రెవెన్యూలో ఇప్పటికే 20 హెక్టార్లను కేటాయించారని ఇంకా 28హెక్టార్ల భూములకు సంబంధించి లొల్లి ఏళ్ళ తరబడి సాగుతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ ప్రక్రియ జరిగితే శ్రీకాళహస్తి,వెంకటగిరి నియోజకవర్గాల్లో సుమారు లక్ష ఎకరాలకు ఒరెండవ పంటకు నీరు అందుతుందని అలాంటి ప్రాజెక్టుపై భూ కేటాయింపు వివాదంతో ముందుకు సాగటం లేదని కలెక్టర్‌కు వివరించారు. రెండు నియోజకవర్గాలకు సాగునీరు మాత్రమే కాదు. మల్లెమడుగు, బాలాజి రిజర్వాయర్లకు నీటిని మళ్ళింపు 203 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు తిరుమలతిరుపతి ప్రజల దాహార్తిని తీర్చుటకు అవకాశం ఉందన్నారు.నేడు కాలువలో పనులు చేపట్టక పోవటంతో పిచ్చి మొక్కలు, పెరిగి రివిట్‌మెంట్ ధ్వంసం అవుతుందని గ్రౌటింగ్ దెబ్బతింటుందని రైతులు వివరించారు. ఈ మేరకు రైతులు మోటార్‌సైకిల్ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మండల తెలుగుదేశం మాజీ జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తాటిపర్తి రవీంద్రరెడ్డి,సుదర్శనం రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి,దొరైరాజు, రేవిళ్ళ రమేష్‌నాయుడుల సారధ్యంలో కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందించారు.

# పల్లె పండగతో గ్రామాల అభివృద్ధి

### - ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

### -32లక్షలతో నూతన రోడ్డు ప్రారంభం !!

కుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లెపండగ 3.0తో గ్రామాల అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అడవిబూదుగూరు గ్రామంలో పల్లెపండగ కార్యక్రమంలో 32లక్షలతో నిర్మి ంచిన ఆరువందల మీటర్ల సిసి రోడ్డును ఆయన ప్రారంభించి ప్రసంగించారు.గత ప్రభుత్వ పాలనలో రోడ్లపై ఏర్పడ్డ గుంతలకు తట్టమట్టి వేసేవారు కూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక సిఎం చంద్రబాబునాయుడు, డిసిఎం పవన్ కళ్యాణ్‌లు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైన్లు, వీధిదీపాలు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలోని గ్రామాల్లో హైమాస్ట్ లైట్లను సైతం సిఎం ఆదేశాలతో ఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు మేలు చేస్తున్న సిఎం చంద్రబాబును మరింత ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల



అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, కార్పోరేషన్ డైరెక్టర్లు శరవణ, మణి, స్థానిక నేతలు కృష్ణమూర్తి, చిట్టిబాబు, విభూషణ్, ఎపిఐ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగరాల్లో రూ.1 కోటితో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



పాకాల, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

పాకాల మండలం మొగరాల పంచాయతీలో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మండల స్థాయి అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మొగరాల గ్రామ సమీపంలోని చెరువు కట్టపై వీబీజీ రామ్‌జీ పథకం కింద సుమారు రూ.1 కోటి వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పులివర్తి నాని భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా జేసీబీ వాహనం ఎక్కి రోడ్డు నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మొగరాల గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ రహదారి సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలకూ రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను, అధికారులను ఆదేశించారు. దశాబ్దాల నాటి తమ కల నెరవేరుస్తున్నందుకుగాను గ్రామస్తులు ఎమ్మెల్యే నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్వరం స్పందించి ఆర్థిక భరోసా అందించిన కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

గత వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలు సమస్యలతో కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి విన్నవించిన అర్జీలపై ఆయన స్పందించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముగ్గురు లబ్దిదారులకు మందులు, వైద్య పరీక్షలు కోసం కలెక్టరేట్ నిధుల నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. చిత్తూరు మొరుగానిపల్లి వద్ద నివాసం వుంటున్న వరలక్ష్మీ తన కుమారుడు రఘుబాబు(5)కు మతిస్థిమితం లేదని, తాను నిరుపేద అని వైద్య ఖర్చుల కోసం నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను విన్నవించడంతో కలెక్టర్ ఆమెకు రూ.80 వేల చెక్కును అందజేశారు. అలాగే వి.కోట మండలానికి చెందిన వి.రూప్‌కుమార్ గుండె జబ్బుతో బాధపడుతుండటంతో అతనికి వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలు చెక్కులు అందజేశారు. అలాగే వెదురుకుప్పం మండలానికి చెందిన వికలాంగుడు ఎన్.భాస్కర్‌కు రూ.12 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## తొలిదెబ్బ మేమే తీసుకుంటాం!

### - వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, కార్యకర్తలకు హర్షిత్‌రెడ్డి భరోసా

చిన్నగొట్టిగల్లు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



స్థానిక ఎన్నికల్లో వైఎస్సా ర్‌సీపీ అభ్యర్థులు, కార్యకర్తలను బెదిరిస్తే భయపడేది లేదని, వారికి అండగా నిలుస్తామని వైఎస్సా ర్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నగొట్టిగల్లు మండలంలోని దేవరకొండ, చట్టేవారి పాలెం, కోటబైలు, రంగన్నగారి గడ్డ పంచాయతీల్లో ఆయన పర్యటించి పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. నామి నేషన్లు చించేస్తామని, అభ్యర్థులను కొడతామని బెదిరింపులకు పాల్పడినా వెనుకడుగు వేసేది లేదని, కార్యకర్తలు, అభ్యర్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చెవిరెడ్డి భా స్కర్‌రెడ్డి హయాంలో చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, కరోనా సమయంలో అందించిన సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు కుల ధ్రువీక రణ, ఎన్‌ఓసీ, పోలీస్ క్లియరెన్స్ తదితర ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## సక్రమంగా విధులు నిర్వహణ

పెనుమూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

మండల పరిధిలో గ్రామాల అభివృద్ధికి విడిఓలు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఎంపిడిఓ ఢిల్లీబాబు సూచించారు. ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం గ్రామాల అభివృద్ధిపై ఎంపిడిఓ ఢిల్లీబాబు విడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పారిశుధ్య సిబ్బందిని సమన్వయం చేసుకుని చెత్తచెదారంను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిశుభ్రంగా వుంచుకోవాల్సి న బాధ్యత విడిఓలదే అన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, నిధులు వృధా కాకుండా అభివృద్ధి పనులకు వెచ్చించాలన్నారు. కొన్ని పంచాయతీల్లో విడిఓలు పనుల పట్ల అశ్రద్ధ చూపుతున్నారని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఎంపిడిఓ స్పష్టం చేశారు. అత్యధిక పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్ళలో విడిఓలు అశ్రద్ధ చూపుతున్నారని, ఇకపై గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. తాము తరచు గ్రామాల్లో జరుగుతున్న పనులకు పర్యవేక్షిస్తామని, విడిఓలు బాధ్యతగా విధులు నిర్వర్తించి నిధులను సద్వినియోగం చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా వుందన్నారు.

## పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 సమస్యలు

చిత్తూరుహెల్త్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి సమస్యలపై 40 అర్జీలు అందాయి. ఈ అర్జీలను పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాన్ కేడర్ ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డిఎస్పీ జె.వెంకట నారాయణలు హాజరై ఎస్పీ తుషార్ డూడితో కలిసి ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భూతగాదాలకు సంబంధించి అత్యధికంగా 15 అర్జీలు అందగా, ఆస్తి తగాదాలు 6, కుటుంబ తగాదాలు 6, డబ్బు తగాదాలు 4, పోలీసు సేవలు 3, చిన్న గొడవలు 2, వేధింపులు 2, బంగారు ఆభరణాల దొంగతనం 1, దారి సమస్యలపై ఒక అర్జీ అందాయి.

## స్పెషల్ ఆఫీసర్‌గా డాక్టర్ వి. రమణ్ కుమార్ బాధ్యతల స్వీకారం

చిన్నగొట్టిగల్లు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



చిన్నగొట్టిగల్లు మండల స్పెషల్ ఆఫీసర్‌గా డాక్టర్ వి. రమణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం చిన్నగొట్టిగల్లు మండల అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు



రామకుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని సింగసముద్రం జడ్పీహైస్కూల్‌లో సోమవారం అటవీ శాఖచే వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణ, అడవుల రక్షణ, మానవ వన్యప్రాణుల మధ్య బంధం తదితరాలను వివరించారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ హరికుమార్, బీట్ ఆఫీసర్లు హరిబాబు, గోవిందరాజులు,సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిపంటపై ఒంటరి ఏనుగు దాడి

రామకుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని ననియాల తాండా అటవీ గ్రామ శివార్లలో రైతులు సాగు చేస్తున్న వరిపంటపై ఒంటరి ఏనుగు దాడి చేసింది. ఆదివారం అర్ధరాత్రి రైతులు కాంతమ్మ, కోదండనాయక్, అస్రనాయక్‌లకు చెందిన వరి, పశుగ్రాసాన్ని తిన్నంత తిని నాశనం చేసింది. ఒంటరి ఏనుగు సంచారంతో ననియాల ప్రాంత ప్రజలు, రైతులు భయాందోళనలు చెందుతున్నారు. అటవీ అధికారులు ఒంటరి ఏనుగును దారి మళ్లించాలని కోరుతున్నారు.

## ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం

రామకుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం, కంచిదాసనపల్లి, చిన్నగెరిగపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ ఉత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు, గర్భిణులు, బాలింతలు, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స ంధ్య, సూరికుమార్‌నాయక్, సుబ్బలక్ష్మి, శారద, లక్ష్మీదేవి, సుశీలమ్మ, రేఖ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో మాసోత్సవాలు



శాంతిపురం,అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మాసోత్స వాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నారసింహేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కడ సభ్యురాలు సుగుణమ్మ హాజరై మహిళలకు, బాలికలకు ఆరోగ్యసంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్‌ను ఘన ంగా సత్కరించారు. కార్యక్రమంలో చెంగప్పస్వామి, సూపర్‌వైజర్ ద్రాక్షాయణి,మహిళలు పాల్గొన్నారు.

## అండర్ -14 హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



బైరెడ్డిపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని తీర్థం జడ్పీహైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న యశ్వంత్ అండర్ -14 హ్యాండ్‌బాల్ రాష్ట్రజట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం లక్ష్మీపతి తెలిపారు. ఇతను ప్రస్తుతం తిరుపతిలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడనా న్నరు. కాగా యశ్వంత్‌ను స్థానికులు అభినందించారు.

## అభివృద్ధి, సంక్షేమంకు పెద్దపీట



### - రూ.1.58 కోట్ల పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే గురజాల

గుడిపాల, అక్టోబర్ 5 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి కలసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ప్రజలకు పిలు పునిచ్చారు. గుడిపాల మండ లంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన నాయుడు సోమవారం రూ.1.58 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాల్లో బిటి, సిమెంటు రోడ్లు వేశామని, కాలువలు నిర్మించామని, బస్సు సౌకర్యాలు కల్పించడం జరిగిందని వివరించారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రజలకు మంచి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ఇలాంటి మంచి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శిరీష, తహసిల్దారు శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, నాయకులు ధనసింగ్, బాలసుబ్రమణ్యాయాదవ్, సికె లావణ్యబాబు, ఎ.పీటర్, సుమతి, దీపశ్రీ అనిల్, శరత్‌బాబు, హేమాద్రినాయుడు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

చిత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

అప్పుల బాధతో ఓ వ్యక్తి చిత్తూరు సుందరయ్యవీధిలోని ఓ ప్రైవేటు లాడ్జిలో కట్టమంచికి చెందిన కులశేఖర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా వున్నాయి. కట్టమంచిలో నివాసం వుంటున్న కులశేఖర్ విపరీతంగా అప్పులు తీసుకుని తిరిగి చెల్లించడానికి సాధ్యం కాలేదు. అలాగే ఇతనికి కుటుంబ సమస్యలు చుట్టుముట్టాయి. ఈ క్రమంలో కులశేఖర్ చిత్తూరు సుందరయ్యవీధిలోని ఓ లాడ్జిలో ఈ నెల 3వ తేదీన గది తీసుకున్నాడు. ఈ గది నుండి సోమవారం నుండి దుర్వాసన రావడంతో లాడ్జి యాజమాన్యం వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఇన్స్‌పెక్టర్ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ నాగప్ప సిబ్బంది లాడ్జికి వెళ్ళి గది తలుపులు తెరిస్తే కులశేఖర్ మృతదేహం నుండి దుర్వాసన వస్తోంది. ఈ మేరకు పోలీసులు కులశేఖర్ మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు యల్లమంద విద్యార్థులు





యర్రావారిపాలెం అక్టోబర్ 5 ప్రభాతవార్త :

యల్లమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెడ్డివారిపల్లి విద్యార్థులు రగ్బీ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బి. శ్రీ మణికంఠ నాయుడు అండర్17 విభాగంలో, బి. మనోజ్ అండర్14 విభాగంలో రగ్బీ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ మీట్‌కు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలు కాకినాడలో నిర్వహించనున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సువార్తవాణి, వారిని రాష్ట్రస్థాయి పోటీలకు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

### - కడ పి.డి. వికాస్ మర్మత్



కుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై 66వినతిపత్రాలు అందించారు. వాటిని స్వీకరించిన పి.డి. వాటి పరిష్కారంకు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరించి ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూలత మరింత పెరిగేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో కడ తహశీల్దార్ శివయ్య, డిడిఓ నరసింహనాయుడు, డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బిల్డింగ్ సొసైటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం



కుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

కుప్పం సహకార బిల్డింగ్ సొసైటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం స్థానిక బస్టాండ్‌లో ఘన ంగా నిర్వహించారు. బిల్డింగ్ సొసైటీ ఛైర్మన్‌గా రవి, వైస్‌ఛైర్మన్‌గా గిరిధర్, డైరెక్టర్లుగా అల్లాబకష్, మురళి, శ్రీకాంత్‌ల చేత ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు పట్టణంలో దేశం శ్రేణులు చెరువు కట్ట వద్దనుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో సిఎం పిఎ శ్రీకాంత్, రెస్కోఛైర్మన్ ప్రతాప్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు,మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, ఉదయ్, సుబ్బు, వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కుప్పంలో నేడు వరుణయాగం..వరుణజపం

### - శ్రీతిరుపతి గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర



కుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీతిరుపతి గంగమ్మ ఆలయం ఆవరణలో మంగళవారం వర్షాల కోసం వరుణయాగం, వరుణ జపం కార్యక్రమంను ఆలయ ం, దేవదాయ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు తెలిపారు. లోక కళా ్యణార్థం, వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుబిక్షంగా ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వభూమి కాపాడాలని ఫిర్యాదు

కుప్పం, అక్టోబర్ 5 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం చీకటిపల్లి పంచాయతీలో సుమారు ఇరవై ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణలనుంచి కాపాడాలని గ్రామస్తులు సోమవారం కడ పి.డి.వికాస్ మర్మత్‌కు వినతి పత్రం అందించారు. గ్రామంలోని సర్వేనెం 73,74లో ముప్పై ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో పలువురు రైతులకు 2010లో ప్రభుత్వం కొంతభూమికి డికెటిపట్టాలు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో కొందరు ప్రభుత్వభూమిని ఆక్రమించారన్నారు. ప్రస్తుతం మిగిలి ఉన్న ఇరవై ఎకరాల భూమిని కొందరు నాయకులు ఆక్రమణకు యత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈస్థలాన్ని పరిరక్షించి పేద ప్రజలకు కాలనీ ఇళ్లకోసం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన కస్తూరికి తగు ప్రోత్సాహం



గుడుపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త

జాతీయ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్రజట్టు తరపున ఆడి బంగారుపతకం సాధించిన గుడుపల్లె మండలం సోడిగానిపల్లి విద్యార్థిని కస్తూరికి తగు ప్రోత్సా హం అందిస్తామని కడ పి.డి. వికాస్ మర్మత్ తెలిపారు. సోమవారం కస్తూరి కడపి.డి.ని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆమెను పి.డి. అభినందించారు. సొన్నార్స నపల్లికి చెందిన సుబ్రమణ్యం, రేణుకమ్మల కుమార్తె కస్తూరి ఇటీవల మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారుపతకం సాధించిన విషయం విదితమే. కాగా కస్తూరికి లయన్స్‌క్లబ్ తరపున ఇరవై వేల ప్రోత్సా హకం అందించనున్నట్లు సలహాదారు మహేష్ తెలిపారు. ఈసందర్భంగా హెచ్ఎం విజయ్‌కుమార్ పిఇటి లోకేష్‌ను, కస్తూరిని అభినందించారు.

## ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్లచే అన్నదానం



రామకుప్పం,అక్టోబర్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారం ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం జరిపారు. తన తండ్రి, సీనియర్ పాత్రికేయులు, విద్యావేత్త కంచర్ల రామయ్య జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశజంచారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు ఉదయ్‌కుమార్, సీతాపతి, గుర్రప్ప, కామరాజు నాయక్, రవిరెడ్డి, రాజేంద్ర, నాగభూషణం, బాలరాజు, సుబ్రి, మంజునాథ్ పాల్గొన్నారు.

## ఎఫ్ ఆర్ ఓగా శ్రీనివాసులురెడ్డి బాధ్యతలు



పలమనేరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

పలమనేరు ఎఫ్ ఆర్ ఓగా శ్రీనివాసులురెడ్డి సోమవారం స్థానిక అటవీ శాఖ కార్యా లయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెనుగొండ ఎఫ్ ఆర్ ఓగా పనిచేస్తూ బదిలీపై పలమనేరుకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎఫ్ ఆర్ ఓగా పనిచేసిన చంపలా నాయక్ కర్నూలు జిల్లా బైరుట్ల ఎఫ్ ఆర్ ఓగా బదిలీ అయ్యారు.

## అటవీ భూముల పరిరక్షణలో ఎజీపీకి అభినందనలు

పలమనేరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త:



అటవీ భూముల పరి రక్షణలో పలమనేరు కోర్టు ఎజీపి కట్టా జగదీశ్‌ను అటవీశాఖ డివిజనల్ అధికారి అభినందిం చారు. పలమనేరు అటవీశాఖ పరిధిలోని కీలపట్ల రేంజ్ మాధవరం పరిసర ప్రాంతాల్లో వంద ఎకరాలు అటవీ భూములు ఆక్రమణ దారులనుండి పరిరక్షి ంచడంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కట్టా జగదీశ్ కీలకంగా కృషి చేశారు. ఈ కేసు 29.09.26 న పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణకు వచ్చింది. ఈ భూములు అటవీభూములుగా పరిగణిస్తూ ఆక్రమణ దారులకు ఎలాంటి హక్కులు లేవని కోర్టు తెలిపింది.

# విత్తనమే భవిష్యత్ ఆహార భద్రతకు బీజం

## రబి విత్తన దినోత్సవంలో శాస్త్రవేత్తల సూచనలు

తిరుపతి విద్య, అక్టోబర్ 5 ప్రభాత వార్త



మంచి విత్తనం.. మంచి పంటకు పునాది అని, భవిష్యత్ తరాలకు విత్తన సంపదను అందించడం ద్వారా ఆహార భద్రతను బలోపేతం చేయవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానంలో రబి విత్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు వివిధ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. డాక్టర్ టి. మురళీకృష్ణ, ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఎంపికతో పాటు స్థానిక, సాంప్రదాయ విత్తనాలను పరిరక్షి ంచాల్సిన అవసరం ఉందన్నారు. చెరుకులో ముివ్వ తొలిచే, కాండం తొలిచే, రసం పీల్చే పురుగుల నివారణ పద్ధతులను వివరించారు.డాక్టర్ ఎం. శాంత ప్రియ చిరుధాన్యాల ప్రాధాన్యత, రాగిలో నూతన రకాల గురించి వివరించారు. ఎల్‌నినో పరిస్థితులను తట్టుకునే రకాలపై రైతులతో చర్చించి, చిరుధాన్యాల ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేశారు. చెరుకు శాస్త్రవేత్త కె.ఆర్. ఠాగూర్ చెరుకు సాగులో మెలకువలు, రకాల ఎంపికలో జాగ్రత్తలను వివరించి, పరిశోధనా స్థానంలో రూపొందించిన 2016 టి7 రకం గురించి తెలిపారు. డాక్టర్ బి. వజయంత బెల్లం తయారీలో నాణ్యతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ పి. నాగమణి చెరుకు, చిరుధాన్యాల్లో వచ్చే ఎర్రకుళ్లు, కాటుక, అగ్గి తెగుళ్ల నివారణ పద్ధతులను వివరించారు.విత్తనం చిన్నదైనా దాని ప్రాధాన్యత ఎంతో గొప్పదని, మంచి విత్తనం-మంచి పంట-రైతు అభివృద్ధి-దేశ ఆహార భద్రత అనే సందేశాన్ని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతులు గోపాల్‌రెడ్డి, రామ్మోహన్ నాయుడు, బాబు, విమలమ్మ, అయ్యప్ప నాయుడు, సుధాకర్ నాయుడులను సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన రైతులందరికీ రాగిలో వకుల రకం విత్తనాలను ఒక్కో ఎకరానికి అవసరమైన పరిమాణంలో

# ఫీజు వసూలైంది.. అభివృద్ధి పనులేవి?

## ఐఏఎస్ఈలో రూ.1,525 డెవలప్‌మెంట్ ఫీజుపై విద్యార్థి ప్రశ్నలు

తిరుపతి విద్య, అక్టోబర్ 5 ప్రభాత వార్త



విద్యార్థుల నుంచి డెవలప్‌మెంట్ ఫీజు వసూలు చేసినప్పుడు ఆ మొత్తాన్ని ఏ అవసరాలకు వినియో గించారో స్పష్టత ఉండాల్సిందేనని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఈ కళాశాల బి.ఎడ్ విద్యార్థి మహేష్‌బాబు కోరారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ.1,525 చొప్పున వసూలు చేసిన నేపథ్యంలో మొత్తం వసూళ్లు, ఖర్చుల వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.డెవలప్‌మెంట్ ఫీజుతో కళాశాలలో చేపట్టిన పనులేంటి ? విద్యార్థులకు కల్పించిన అదనపు వసతులేంటి ? వాటికి ఎంత ఖర్చు చేశారు ? ప్రస్తుతం ఎంత మొత్తం మిగిలి ఉంది ? వంటి వివరాలను వెల్లడించాలని ఆయన కోరారు. ఫీజు నిర్ణయానికి సంబంధించిన ఉత్తర్వులతో పాటు ఆదాయ, వ్యయ వివరాలు, బిల్లులు, వౌచర్లు, కొనుగోలు పత్రాలు, వర్క్ ఆర్డర్లు, ఆడిట్ నివేదికలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.ఫీజు పేరుతో విద్యార్థుల నుంచి డబ్బు తీసుకోవడం కంటే, ఆ మొత్తాన్ని వారి విద్యా అవసరాలకు ఎలా ఉపయోగించారన్నదే ముఖ్యమని మహేష్‌బాబు అన్నారు. రూ.1,525తో ఏ అభివృద్ధి పనులు జరిగాయో, ఏ పరికరాలు సమకూర్చారో, మౌలిక వసతుల పరంగా విద్యార్థులకు కలిగిన ప్రయోజనం ఏమిటో వివరించాలని కోరారు.వసూలు చేసిన మొత్తానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించకపోతే సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తామని మహేష్‌బాబు తెలిపారు. విద్యార్థుల నుంచి వసూలు చేసే ప్రతి ఫీజుకు లెక్కలు స్పష్టంగా ఉండాలని, వాటి వినియోగంపై పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# కేకేసీపై అనుమానాలుంటే ఆప్షన్‌లో ఎందుకు ?

## కౌన్సిలింగ్ నుంచి తొలగించాలని ఏఎస్ఎఫ్ డిమాండ్

తిరుపతి విద్య అక్టోబర్ 5 ప్రభాత వార్త



పుత్తూరులోని కేకేసీ న్యాయ కళాశాల నిర్వహణ, ప్రవేశాలు, మౌలిక వసతులపై సందేహాలు ఉన్నప్పుడు విద్యార్థుల కౌన్సిలింగ్ ఎంపికల్లో ఆ కళాశాలను కొనసాగించడం ఎందుకని ఆంధ్ర విద్యార్థుల సమాఖ్య ప్రశ్నించింది. కళాశాలపై సమగ్ర విచారణ పూర్తయ్యే వరకు కౌన్సిలింగ్ ఆప్షన్ల నుంచి తొలగించాలని కోరుతూ ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు వినతిపత్రం అందజేసింది.గతంలో కన్వీనర్ కోటాలో కేకేసీ న్యాయ కళాశాలలో సీట్లు పొందిన పలువురు విద్యార్థులు ప్రవేశాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఏఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కౌన్సిలింగ్‌లో కళాశాల ఎంపికను తక్షణమే తొలగించాలని కోరారు.ఒకే భవనంలో ఎస్వీయూ పరిధిలోని వ్యాపార నిర్వహణ, కంప్యూటర్ అనువర్తనాలు, న్యాయ విద్య కోర్సులతో పాటు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని వైద్య, ఆరోగ్య కోర్సులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఏఎస్ఎఫ్ పేర్కొంది. ఆయా కోర్సులకు నిబంధనల ప్రకారం ప్రత్యేక తరగతి గదులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, అధ్యాపక సిబ్బంది, ఇతర మౌలిక వసతులు ఉన్నాయా అనే అంశంపై ప్రత్యేక కమిటీతో విచారణ జరపాలని కోరింది.కన్వీనర్ కోటా ప్రవేశాలు నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరుగుతున్నాయా, న్యాయ విద్యకు అవసరమైన మౌలిక వసతులు, అధ్యాపక సిబ్బంది అందుబాటులో ఉన్నారా అనే అంశాలను అధికారులు పరిశీలించాలని శ్రీధర్ కోరారు. సంబంధిత విశ్వవిద్యాలయాలు, నియంత్రణ సంస్థల నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశంపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విచారణ తేలకముందే విద్యార్థులు కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తే, భవిష్యత్తులో వారు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల విద్యా భవిష్యత్తు, భద్రత, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని ఏఎస్ఎఫ్ కోరింది. కార్యక్రమంలో కార్యదర్శులు జ్యోతి ప్రకాష్, వెంకటేష్, కమిటీ సభ్యులు హరిప్రసాద్, మహేంద్ర పాల్గొన్నారు.

# తల్లి పోషణే శిశువు బలం

## మంగళం అంగన్‌వాడీలో పోషణ మాసం

తిరుపతి విద్య అక్టోబర్ 5 ప్రభాత వార్త



తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యకరంగా ఎదుగుతాడని, గర్భధారణ నుంచే పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని మంగళం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో అవగాహన కల్పించారు. తొమ్మిదో రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా మన అంగన్‌వాడీ-మన బాధ్యత అనే సందేశంతో గర్భిణులు, బాలింతలకు పలు అంశాలపై వివరించారు.గర్భిణులు, బాలింతలు రోజువారీ ఆహారంలో వైవిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తగినంత ప్రొటీన్, ఐరన్, ఫోలిక్ యాసిడ్ తీసుకోవడంతో పాటు సమతుల్య ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. తల్లి ఆరోగ్యంపై తీసుకునే జాగ్రత్తలు శిశువు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వివరించారు.ప్రసవం తర్వాత శిశువుకు తల్లిపాలే ప్రధాన పోషకాహారమని, శిశువు వయసుకు అనుగుణంగా సరైన ఆహారం అందించాలని సూచించారు. కుటుంబంలో చిన్నారుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను చిన్ననాటి నుంచే పెంపొందించాలని అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ కేంద్రం ఆహారం పంపిణీకే పరిమితం కాకుండా తల్లి, శిశు పోషణ, ఆరోగ్యం, సంరక్షణ, ప్రారంభ బాల్య అభివృద్ధికి కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ, ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో అందిస్తున్న సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రీదేవి, విజయవాహిని సేవా సంస్థ ప్రతినిధి పి.వి. వరలక్ష్మి, సహాయక నర్సు, మధ్యస్థాయి ఆరోగ్య కార్యకర్త, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# శ్రీ మరగదాంబిక అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

నాగలాపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త:



నాగలాపురం మండలం సురుటుపల్లిలో కొలువై ఉన్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 20 తేదీవరకు నిర్వహించనున్న శ్రీ మరగదాంబిక దేవి నవరాత్రి ఉత్సవాలకు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంను ఆలయ అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ మేరకు శ్రీ పల్లికొండేశ్వరదేవస్థానం ఈవో పి.లత, ఆలయ ప్రధాన అర్చకులు కార్తీకేయన్, పరంధామన్, మాజీ మార్కెట్ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఏర్పాట్లు గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు.

# అంగన్వాడీ సేవలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి

రామచంద్రాపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:




అంగన్వాడి సేవలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని రాయల్ చెరువు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి అన్నారు సోమవారం అనుపల్లి అనుపల్లి హెచ్ డబ్ల్యు నూతుగుంటపల్లి బొప్పరాజు పల్లి అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1000 గోల్డెన్ డేస్ పిఎం వి వై ఎ ఐ ఈ సి డి స్క్రీనింగ్ మూడు ఆరు సంవత్సరాల పిల్లల హాజరు సెల్ఫ్ రిజిస్ట్రేషన్ ఎస్ఎంఎస్ ద్వారా సర్వీస్ నోటిఫికేషన్ పోషణ హెల్ప్ లైన్ 1515 వైవిధ్య ఫలితమైన పౌష్టికాహారం కార్యక్రమాల గురించి తల్లులకు గర్భిణులకువివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రమీల హరిత విమల తరుణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప చిత్రలేఖన పోటీల్లో

# కుప్పం బాదూరు విద్యార్థిని ప్రతిభ



రామచంద్రాపురం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

సేవా సంకల్ప చిత్రలేఖన పోటీల్లో కుప్పం బాదూరం ఎంపీఎస్ పాఠశాలకు చెందిన పి వేదశ్రీ ప్రతిభ కనపరచారని ఎంఈఓ మార్కండేయ నాయుడు అన్నారుసోమవారం ఎంఈఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత శనివారం తిరుచానూరు జడ్పీహెచ్ఎస్ లో జరిగిన పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం సాధించారన్నారు త్వరలో అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యబోధన జరగాలి

తిరుపతి,అక్టోబర్ 5ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విద్య శాఖపై ప్రత్యేక దృష్టి సారించారని పేద విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని తిరుపతి టిడిపి ఇన్చార్జి జేబి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. తిరుపతి 6వ డివిజన్ ఉప్పొంగి హరిజనవాడ నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను సోమవారం శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్య ప్రమాణాలతో బాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. స్వయంగా చిన్నారులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు సంబంధించి తానే స్వయంగా చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఇఒ బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ సిఎండికి 82వినతులు

## -ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్



తిరుపతి,అక్టోబర్ 5ప్రభాతవార్త:

ఎస్పీడీసీఎల్ పరిధిలో సోమవారం జరిగిన డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండికి వినియోగదారుల నుండి 82 వినతులు అందినట్లు ఆ సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటీ, ఫైనాన్స్/ఎఫ్ఎసి) పి. అయూబ్ ఖాన్ తెలిపారు కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సిఎండి కార్యక్రమంలో సమస్యలను వినియోగదారులు తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్లు 1912 గానీ 1800 425 155333కు కాల్ చేయడం,వాట్సాప్ 91333 31912 నంబర్‌కు చాట్ చేయడం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

# కోదండ రామస్వామి ఆలయ ప్రాంతం సమస్యలపై కమిషనర్‌కు వినతి



తిరుపతి,అక్టోబర్ 5ప్రభాతవార్త:

39వ వార్డు ప్రజల పౌర సమస్యలపై ఒక సమగ్రమైన వినతిపత్రాన్ని సోమవారం బిజెపి నాయకులు నగరపాలక కమిషనర్‌కు సమర్పించారు. బిజెపి తిరుపతి జిల్లా జనతావారధి కన్వీనర్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్,జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష రామకృష్ణ ఈ వినతిపత్రాన్ని అందజేశారు. కోదండ రామస్వామి ఆలయం, షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంతాల్లో స్థానికులు, భక్తులు సందర్శకులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

# ఘనంగా అంగన్‌వాడీ మాస ఉత్సవాలు

విజయపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త:



విజయపురం మండలంలో సోమవారం ఐసీడీఎస్ నగరి ప్రాజెక్ట సీడీపీవో ఇందిరా ప్రియదర్శిని, సూపర్‌వైజర్లు శ్యామల, లక్ష్మిల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, కార్యకర్తలు అంగన్‌వాడీ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీహరిపురం, మహారాజపురం, మల్లారెడ్డి కండ్రిగ,పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంలోచిరు ధాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు ఉండేలా చూసుకోవాలని, పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యమని సీడీపీవో పేర్కొన్నారు. శ్రీహరిపురం ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకమరాజు మాట్లాడుతూ తల్లిబిడ్డ క్షేమంగా ఉండాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, నిర్మల, నదియా,శాంతి, సుజాత మోహన, విజయ, హైమ,నందిని, అనిత, గంగోత్రి, రేణుక, సుధ, ఉపాధ్యాయులు వెంకమరాజు, రవి, వేలు, సురలక్ష్మి, సురేష్, సుబ్రహ్మణ్యం, చంద్రరెడ్డి, పలువురు గర్భవతులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

# ఉద్యోగానికి ముందు.. నైపుణ్యాల బాట

## 250 మంది ఎం.ఎస్సీ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ

తిరుపతి విద్య అక్టోబర్ 5 ప్రభాత వార్త



ఎం.ఎస్సీ చదువు పూర్తయిన తర్వాత ఉన్నత విద్య, పరిశోధనతో పాటు ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులకు శిక్షణ అందిస్తోంది. కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రం, జంతు శాస్త్రం, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ విభాగాలకు చెందిన సుమారు 250 మంది ఎం.ఎస్సీ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అకడమిక్ పరిజ్ఞానానికి అదనంగా ఉద్యోగ, పరిశోధన రంగాల్లో అవసరమైన కమ్యూనికేషన్, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వం, టీమ్ వర్క్, సమస్య పరిష్కారం, సమయ నిర్వహణ, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రాక్టికల్ కార్యకలాపాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. పద్మావతి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు బి. దేవ ప్రసాద్ రాజు, వై. సునీత, ఎస్. కిషోర్, పరమగీతం సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డా. చంద్రశేఖర్, డా. చ. వివేక్ కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారు. విద్యార్థులను భవిష్యత్ ఉన్నత విద్య, పరిశోధన, ఉపాధి అవకాశాలకు సన్నద్ధం చేయడమే కార్యక్రమం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు తీర్మానాలు అభినందనీయం

కేవీబీపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త:




బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో అక్టోబరు 2న దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా మార్చేందుకు తీర్మానాలు, చేసి ప్రజలు ప్రతిజ్ఞ చేయడాన్ని ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేవీబీపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా మార్చేందుకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ ప్రత్యేక గ్రామసభల కార్యక్రమాన్ని మేము స్వాగతిస్తున్నాం. బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లాయంత్రాంగం ముఖ్యంగా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి భారత్‌ను బాల్య వివా హ రహిత దేశంగా మార్చేందుకు సామూహికంగా ప్రతిజ్ఞ చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాలకు సూచించింది. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 2.42 లక్షలకు పైగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించగా, ఆయా గ్రామాలను బాల్య వివాహరహిత గ్రామాలుగా మార్చేం దుకు తీర్మానాలు చేశారు. అనంతరం బాల్యవివాహాలను అరికట్టేందుకు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరంగ చెరువు, ఇర్లఇండ్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ మా అంగన్‌వాడీ ఉత్సవం

పుత్తూరురూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త:




శ్రీరంగ చెరువు, ఇర్ల ఇండ్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ మా అంగన్‌వాడీ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రీ స్కూలు విద్య, సమగ్ర అభివృద్ధిపై తల్లిదండ్రులు, లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అందుతున్న సందేశాలు, సూచనలపై అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు స్పందించి అందులో తెలియజేసే పోషణ, ఆరోగ్యం, పిల్లల సంరక్షణ, అంగన్‌వాడీ సేవలకు సంబంధించిన సమాచారాన్ని వినాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్య హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రీ స్కూలు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గౌరి, ఆశ కార్యకర్త వనజ, ఏడబ్ల్యుడబ్ల్యు యశోద, నీరజ, రీటా, కమల, ఏడబ్ల్యుహెచ్‌లు సుబ్బరత్న, ఉష, రోహిణి, దేవి, పాఠశాల ఉపాధ్యాయులు సయ్యద్, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

## న సత్యవేడు మండలానికి ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

సత్యవేడు, అక్టోబరు 5 ప్రభాతవార్త:



సత్యవేడు మండల పరిధిలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో సత్యవేడు మండలానికి చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. సత్యవేడు మండలం మాధనపాళెం పాఠశాలలో పని చేస్తున్న కె.గిరి(తెలుగు), దాసుకుప్పంలో విధులు నిర్వహిస్తున్న జి.బాలకృష్ణను వారి విద్యాబోధన, విద్యార్థుల పట్ల అంకితభావం, పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న గుర్తిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులతో సత్కరించారు. తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి, పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే మహత్తర బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో నిబద్ధతతో పని చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించిసత్కరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న కె.గిరి, జి.బాలకృష్ణలను తోటి ఉపాధ్యాయులు, విద్యా రంగానికి చెందిన పలువురు అభినందించారు. తమ సేవలకు లభించిన ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచుతుందని, విద్యార్థుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో పనిచేస్తామని అవార్డు గ్రహీతలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

నాగలాపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త:




అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాగలాపురం మండలానిక చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులనుత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేసి తిరుపతిలోని అనంత రెసిడెన్సీలో ఆదివారం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. నాగలాపురం మండలం వేంబాకం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పి.మునిరత్నం, జానికాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పి.విజయ కుమార్ వారి విద్యాబోధన, విద్యార్థుల పట్ల అంకితభావం, పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులతో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్.కుమార్, పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న పి.మునిరత్నం, పి.విజకుమార్లకు తోటి ఉపాధ్యాయులు, విద్యా రంగానికి చెందిన పలువురు అభినందించారు.

6 CTR 5:6 CTR 5.qxd 10/5/2026 11:35 PM Page 1



## ఆయిల్ పాము సాగు విస్తరణపై ఉద్యాన రైతులకు అవగాహన

### :జిల్లా ఉద్యాన శాఖ అధికారి జయభారత్ రెడ్డి

రైల్వే కోడూరు రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త



ఎన్ఎంఈఓ ఓపి పథకం కింద ఆయిల్ పాము సాగు విస్తరణపై ఉద్యాన రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రైల్వే కోడూరు మండలంలోని అబ్బి నాయుడు పల్లె గ్రామంలో జాతీయ తిన్నదగిన మిషన్ ఆయిల్ ఫామ్ పథకం కింద సాగు విస్తరణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తిరుపతి జిల్లా ఉద్యాన శాఖ అధికారి జయభారత్ రెడ్డి అన్నారు. సోమవారం అబ్బి నాయుడు పల్లెలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి సాగులో ఎదురవుతున్న వాతావరణ మార్పులు, ధరల హెచ్చుతగ్గులు వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ ఫామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే ప్రత్నమ్నాయ పంటగా, వాణిజ్య పంటగా నిలుస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. రైల్వే కోడూరు ఉద్యాన పరిశోధనా స్థానం అనంతరాజుపేట శాస్త్రవేత్త తనూజ ఆయిల్ ఫామ్ సాగులో భూమి ఎంపిక, గుంతల తయారీ, నాటే దూరం, నాణ్యమైన మొక్కల ఎంపిక, నీటి యాజమాన్య పద్ధతులు, ఎరువుల నిర్వహణ, అంతర పంటల సాగు, వ్యాధులను నియంత్రణ అధిక దిగుబడులను సాధించే ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు సమగ్రంగా వివరించారు. డాక్టర్ యోహాన్ శాస్త్రవేత్త ఉద్యాన పరిశోధన స్థానం మాట్లాడుతూ ఏలినినో ప్రభావ పరిస్థితులను ఎదుర్కొనడానికి ఉద్యాన పంటలు అవలంబించాల్సిన పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సంస్థ రైతులకు నాణ్యమైన మొక్కల సరఫరా సాంకేతిక మార్గదర్శకాలు, పంట నిర్వహణలో సహాయం మరియు రైతులు ఉత్పత్తి చేసిన తాజా గెలలు కొనుగోలు చేసే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఉద్యాన శాఖ అధికారి భాస్కర్, సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ కొండారెడ్డి, ఉద్యాన గ్రామ సహాయకులు ఉదయభాను, శ్రావణ కీర్తి, దినేష్, పి రామయ్య మరియు ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను తనిఖీ చేసి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడండి

### జిల్లా కలెక్టర్ కు ఆమ్ ఆద్మీ పార్టీ విజ్ఞప్తి



తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 05 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లాలోని అన్ని పరిశ్రమలను ఆకస్మిక తనిఖీ చేసి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నగేష్ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో పారిశ్రామిక కేంద్రాలలో రేణిగుంట ప్రాంతంలోనూ, మొన్నటి రోజున మేనకూరు సెజ్, శ్రీ సిటీ ప్రాంతంలో ప్రమాదం జరిగి కార్మికులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు.ప్రభుత్వం ఎంత ఆర్థిక సహాయం చేసినా జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేమని, ముందస్తు ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి పరిశ్రమల చట్టాన్ని ఉల్లంఘించి ఏ సంస్థ యాజమాన్యం తప్పు చేసిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు బాలసుబ్రమణ్యం తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి నీలా విజయభాస్కర్ తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జ్ బొంతల రాజేష్ రాయల్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడివాక చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎరికంబట్టులో అంగన్‌వాడీలో పోషణ్ మాసంపై ర్యాలీ

నారాయణవనం, అక్టోబర్ 5 ప్రభాతవార్త :




పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఎరికంబట్టు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసం ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయ వాహిణి చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్టు సహకారంతో అందించింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీల ద్వారా గర్భవతులకు, తల్లులకు, చిన్నారులకు అందుతున్న పోషకాహారం గురించి వివరించారు. పోషకాహారం తీసుకోవడంలో కూడా సమతూల్యతను పాటించాలన్నారు. ఆరోగ్య సేవలు, ప్రీ-స్కూల్, విద్య మరియు తల్లి-శిశు సంరక్షణ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయస్సుకు తగ్గట్టుగా పోషకాహారాన్ని అందించాలన్నారు. పిల్లల ఎదుగుదలను పరిశీలించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బేబి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 25 ఏళ్ల ప్రజాసేవల గురించి వివరించారు. గర్భవతులకు, తల్లులకు పోషకంతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. వీటిని సక్రమంగా వాడుకోవాలన్నారు. ఈ కారక్రమంలో టీచర్ ఎం గోపి, ఎంఎల్‌హెచ్‌పి తేజశ్రీ, ఎఎన్ఎం కల్పన, హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, నవజ్యోతి, రాణి, గౌరి, జీవ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఆచార్యులకు సీనియర్ హోదా

### జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో పదోన్నతులు

తిరుపతి విద్య అక్టోబర్ 5 ప్రభాత వార్త



జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన ఐదుగురు ఆచార్యులు సీనియర్ ప్రొఫెసర్ హోదాకు పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి పదోన్నతి ఉత్తర్వులను అందజేసి, ఆచార్యులను అభినందించారు.అద్వైత వేదాంత విభాగాధ్యక్షుడు, పరమాచార్య గురుకుల కేంద్రం సంచాలకుడు ప్రొ. కె. గణపతి భట్, సాహిత్య విభాగం ఆచార్యుడు, దూరవిద్య-ఆన్‌లైన్ విద్యా కేంద్రం సంచాలకుడు ప్రొ. సి. రంగనాథన్ సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. సాహిత్య సంస్కృతి డీన్, పరిశోధన-ప్రచురణ విభాగం ఆచార్యుడు ప్రొ. కోరాడ సూర్యనారాయణకు కూడా సీనియర్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది.గణిత విభాగం ఆచార్యుడు, విశ్వవిద్యాలయ ప్రజా సంబంధాల అధికారి ప్రొ. వి. రమేష్‌బాబు, సాహిత్య విభాగాధ్యక్షుడు ప్రొ. కె. రాజగోపాలన్ కూడా సీనియర్ ప్రొఫెసర్ హోదా పొందారు. వారికి ఉపకులపతి పదోన్నతి పత్రాలను అందజేశారు.విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర కీలకమని, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగుల అభ్యున్నతికి సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఉపకులపతి తెలిపారు. పదోన్నతి పొందిన ఆచార్యులు తమ బోధన, పరిశోధనతో విశ్వవిద్యాలయానికి మరింత సేవలందించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పదోన్నతి పొందిన ఆచార్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్వీబిసి ఉద్యోగులకు బకాయి ఇంక్రిమెంట్లు విడుదల

తిరుపతి,అక్టోబర్ 5ప్రభాతవార్త



టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఆధ్యాత్మిక భక్తిఛానల్ ఎస్వీబిసి ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించడంలో ఛానల్ ఛైర్మన్ బి.శ్రీధర్‌వర్మ సఫలీకృతులయ్యారు. ఎస్‌విబిసి ఉద్యోగుల జీతాల విషయంలో చొరవ తీసుకొని గత బకాయిల జీతాల ఇంక్రిమెంట్ పొందిన సందర్భంగా సోమవారం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఎస్వీబిసి ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యోగులతో కలిసి గత నెలలో తొలి సమావేశంలోనే ఉద్యోగుల సమస్యలపై సానుకూలత తెలిపారు. ఉద్యోగులు సానుకూలంగా స్పందించారని ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్ వర్మ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు శ్రేష్ఠ గురు పురస్కారాలు

### తిరుపతిలో 21 మందికి ఘన సత్కారం

తిరుపతి విద్య అక్టోబర్ 5 ప్రభాత వార్త



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దే గురువుల సేవలకు గుర్తింపు అవసరమని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపక ులపతి ప్రొ. వి. ఉమా అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఎల్.సి. ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన శ్రేష్ఠ గురు-2026 పురస్కారాల ప్రదానోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గురువు లేని విద్య వెలుగు లేని జీవితం వంటిది అని ప్రొ. ఉమా పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలనే తేడా లేకుండా అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి కె. బాలాజీ అన్నారు. ఇలాంటి పురస్కారాలు ఉపాధ్యాయుల్లో మరింత బాధ్యత, స్ఫూర్తిని పెంచుతాయని మరో మండల విద్యాశాఖ అధికారి బి. భాస్కర్ నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన 21 మంది ఉపాధ్యాయులకు శ్రేష్ఠ గురు-2026 పురస్కారాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుల విభాగంలో జి. మునిశేఖర్, పి. పరంధామ నాయుడు, ఎం. ముని శారద, కె. రవిచంద్రన్, పి. మన్సూర్ అలీఖాన్; ఉపాధ్యాయుల విభాగంలో ఎస్. పుష్పలత, ఎస్. ఖాదెరున్నిసా, కె. వరలక్ష్మి ్మ, జి. ఉమాదేవి, టి. సోఫియా, వై. హేమాద్రి బాబు, ఎ. రాజ నరసింహా, ఎస్‌జీటీ విభాగంలో ఎం. జ్యోతి, ఎస్. లక్ష్మీ ్మదేవి, డా. ఎం. నిర్మలాబాయి, ఎస్. యు.వి. షబానా, ఎస్.జె. శ్రీనివాసన్, డి.వి. రామదేవి, వి.ఎం. సుహాసిని, సి. సూర్యప్రకాశ్, వి. అనిల్‌కుమార్ పురస్కారాలు అందుకున్నారు.ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు తహసునిసా బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేద విద్యార్థులకు విద్యా సహాయం, మానసిక దివ్యాంగుల పిల్లలు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, నిరుపేదలకు సహాయం వంటి సేవలను ట్రస్ట్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాల అభివృద్ధికి కూడా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తన తల్లి కూడా ఉపాధ్యాయురాలు కావడంతో ఆమె స్ఫూర్తితో గురువులను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసునిసా బేగం పేర్కొన్నారు. కార్యక్రమాన్ని బండి మధుసూదనరెడ్డి, షేక్ ఖాదర్‌బాషా తదితరులు నిర్వహించారు.

## మహిళా ఆటోడ్రైవర్లకు ప్రత్యేక ఆటోస్టాండ్ ఏర్పాటు చేయాలి

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 05 ప్రభాతవార్త :

తిరుపతి నగరంలో ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న మహిళా డ్రైవర్లకు ప్రత్యేక ఆటోస్టాండ్ ఏర్పాటు చేయాలని తిరుపతి మహిళా ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా డిప్యూటీ కలెక్టర్‌ను కోరింది. ఈ మేరకు సోమవారం పిజిఆర్ఎస్ లో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ నగరంలో సుమారు 80 మంది మహిళలు ఆటోలు నడుపుతూ జీవనోపాధి పొందుతున్నారని, ప్రత్యేక ఆటోస్టాండ్ లేకపోవడంతో పురుష ఆటోడ్రైవర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్లుగా అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి సమస్యను విన్నవించినప్పటికీ పరిష్కారం కాలేదని, దీంతో పలువురు మహిళలు ఆటో వృత్తిని వదిలి కూలి పనులకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు.మహిళల భద్రతతో పాటు వారి కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్టాండ్, నూతన రైల్వే స్టేషన్, 2, 3వ సత్రాలు, శ్రీనివాసం సత్రం సమీపంలో ప్రత్యేక ఆటోస్టాండ్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహిళా ఆటో యూనియన్ నాయకులు ప్రమీల, లక్ష్మి ్మ, గీత, అనిత, కవిత ఉన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా నాణ్యమైన దిగుబడులు..




తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 05 ప్రభాతవార్త :

మామిడిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అనవసర ఖర్చులు తగ్గించుకొని మంచి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) వారు కోకాకోలా ఇండియా ఫౌండేషన్, న్యూఢిల్లీ వారి సహకారంతో నిర్వహిస్తున్న 'ఉన్నతి మ్యాంగో" పథకంలో భాగంగా రాస్ సేవా నిలయం తిరుపతిలో జిల్లాలోని మామిడి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సుధాకర్, రాము కుమార్, ఉన్నతి మ్యాంగో ప్రాజెక్ట్ సిబ్బంధి చంద్రబాబు, కిషోర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు మాట్లాడుతూ మామిడిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు సరైన సమయంలో చేపడితే మంచి దిగుబడులు పొందటమే కాకుండా నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త పి.ఎస్ సుధాకర్ మాట్లాడుతూ సమగ్ర యాజమాన్య పద్ధతులలో భాగంగా కొమ్మ కత్తిరింపులు చేసిన తోటలలో యూరియా 10 గ్రాములు, సూక్ష్మపోషకాల మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లైతే త్వరగా క్రొత్త చిగురు పెరిగి పూత తొందరగా వస్తుందని తెలిపారు. విస్తరణ శాస్త్రవేత రాము కుమార్ కుమార్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

## గురు బ్రహ్మలకు పాదాభివందనాలు....

రేణిగుంట, అక్టోబర్ 5, ప్రభాతవార్త:



సమాజానికి విద్యా వెలుగులు పంచుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదనీ భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి అందించిన గౌరవం నేటికీ ప్రతి గురువుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఉద్ఘటించారు. రేణిగుంట మండలం వెదుళ్లచెరువు ఎస్టీ కాలనీ మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కె. చంద్రశేఖర్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల్లో చంద్రశేఖర్‌కు ఈ అవార్డు దక్కింది.తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ చేతుల మీదుగా చంద్రశేఖర్ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా భావిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు.విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు వారిలో మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పలువురు వ్యాఖ్యానించారు. రాధాకృష్ణన్ చూపిన గురు మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షి ంచారు.అనంతరం పాఠశాలలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, పాఠశాల కోఆప్షన్ సభ్యుడు డి. జూలియన్ రాజు ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన విద్యార్థులకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రవర్ధిని, ఉపాధ్యాయులు రాజశేఖర్, ప్రియా, గీత, అంగన్‌వాడీ టీచర్ గంగ, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహాదారు డి. అమ్ములు రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవిరాజుకు ఇంటర్నేషనల్ అంబాసిడర్ అవార్డు



పుత్తూరురూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త:

నడకకేవలం ఆరోగ్య సాధనగా కాకుండా సామాజిక ఉద్యమంగా మార్చాలని లక్ష్యంతో వాకర్స్ అసోసియేషన్‌ను ప్రతి మండలం, గ్రామ స్థాయికి విస్తరించి ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు సమాజసేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్ణయించినట్లు వాకర్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ కృషికి గుర్తింపుగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ పి.రవిరాజుకు ఇంటర్నేషనల్ అంబాసిడర్ అవార్డు లభించింది. ఇటీవల హైదరాబాద్‌లో ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ప్రతినిధుల సమక్షంలో జరిగిన ప్రతిష్టాత్మక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. వాకింగ్‌తో ఆరోగ్యం, వాకర్స్ తో సేవ అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి గ్రామంలో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంచడంతో పాటు సేవా కార్యక్రమాల్లో వాకర్స్‌ను భాగస్వాములను చేయడం తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజసేవకు వాకర్స్ వేదికగా నిలవడం సంస్థ ప్రత్యేకతగా మారిందన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజ సేవకు వాకర్స్ వేధికగా నిలవడం సంస్థ ప్రత్యేకతగా మారిందన్నారు. అవార్డు అందుకోవడం వ్యక్తిగత గౌరవమే కాకుండా వాకర్స్ ఉద్యమంతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరికి దక్కిన గుర్తింపుగా డాక్టర్ రవిరాజు పేర్కొన్నారు.

# తిరుపతి డివిజన్

## భూమి హద్దులు నిర్ణయించాలని తహశీల్దార్‌కు వినతి



పెనగలూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త

పెనగలూరు మండలంలో తమ భూమిని పక్క భూమి వారు ఆక్రమిస్తున్నారని సర్వే చేసి హద్దు చూపించాలని తహశీల్దార్ సుమని కి సోమవారం పీజీఆర్ ఎస్ కార్యక్రమంలో బాధితుడు గండికోట రమేష్ బాబు వినతి పత్రాన్ని ఇచ్చారు. నారాయణనెల్లూరు రెవెన్యూ విలేజ్ లోని సర్వే నెంబర్ 6882 లో విస్తీర్ణం1.65 ఎకరాలు భూమిని ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ భూమి నల్లపురెడ్డిపల్లి, నారాయణ నెల్లూరు రెవెన్యూ విలేజ్ లకు బార్డర్ లో ఉందని రీసర్వే లో హద్దులు ఏర్పాటు చేస్తామని గతంలో మండల సర్వేయర్ ఎండార్స్ మెంట్ ఇచ్చారని చెప్పారు. అధికారులు హద్దులు ఏర్పాటు చేయకుండానే ఈ భూమి తమదేనని దౌర్జన్యంగ ఈ భూమి కూడా నదేనని తమభూమి ఆక్రమిస్తున్నారని తెలిపారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ చెప్పారు.

## పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



ఓబులవారిపల్లి 5 అక్టోబర్ ప్రభాతవార్త

ప్రొద్దుటూరుకి వివిధ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు కూడా ఛైర్మన్. ముక్కారూపానందరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజక వర్గంలోని కొత్తపల్లి గ్రామంలో అమరజీ జలంధర్ పథకం కింద మూడు వేల కోట్లతో జలంధర్ పథకాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన వారికి రైల్వేకోడూరు నాయకులు ఘన స్వాగతం పలికి పుష్ప బుచ్చిమిర్చి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని విధాల రైల్వే కోడూరుకి అభివృద్ధి పథకాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా రైల్వేకోడూరు అభివృద్ధిని అంచులంచలుగా ముందుకు సాగేలా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు కోటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి....

ఓబులవారిపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలంలో ఉన్న 22 పంచాయతీ గ్రామాలలో. ఉన్నటువంటి ప్రజలకు సంబంధించిన సమస్యలను అన్ని విధాల శాఖ పరమైన సమస్యలను లు వారం రోజుల్లోపు సమస్యలు పరిష్కరించా లని ఓబులవారిపల్లి తాసిల్దార్ సిద్దేశ్వర రావు సూచించారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన వినతను స్వీకరించి రికార్డులు నమోదు చేయించి సంబంధిత శాఖ అధికారులకు రెఫర్ చేసి వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున విఆర్ఓ జూనియర్ అసిస్టెంట్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు

## రైల్వే కోడూరులో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి

ఓబులవారిపల్లి, 5 అక్టోబర్ ప్రభాతవార్త




తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ. రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి లాంచనంగా జిల్లా అధ్యక్షులు చౌడవరం సుబ్బ నరసయ్య అధ్యక్షతన. ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరులో ముందు ముందు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అంచెలంచలుగా దళిత సమస్యలు పరిష్కారానికి దళితుల ఐక్యత వరదిల్లే విధంగా పార్టీ అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు అంతే కాకుండా దళిత సమాజానికి రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులు సాధించుకునే అంతవరకు పోరాటాలు చేస్తూ ఉంటామన్నారు.. రాబోవు ఎన్నికలలో మన పార్టీ అన్ని నియోజకవర్గాలలో పోటీ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు అందరూ ఒక తాటిపైన నడిచి దళిత రాజ్య స్థాపనకు దళితులు అంబేద్కర్ వాదులు దళిత మేధావులు ఒక తాటిపైన నడిచి. పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు లో ఉన్న పలువురు దళిత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తోపు ఫోరంబోకు స్థలంలోని ఆక్రమణలు తొలగించాలి

### శింగనమల గ్రామ ప్రజలు వినతి



పెనగలూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గ పెనగలూరు మండలం శింగనమల గ్రామంలో సర్వే నెంబర్ 329/1 లో 1.10 ఎకరాల భూమి లో ఉండే ఆక్రమణలను తొలగించాలని మాజీ జడ్పిటీసీ సభ్యుడు ఎర్రి నరసింహులు, గుండ్లూరు వెంకటేష్, గుండ్లూరు మల్లికార్జున, జనార్ధన్, శంకరయ్య లు తహసీల్దార్ సుమని కి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ ఇచ్చారు. సర్వే చేపించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వారికి చెప్పారు.

## ఆదర్శ పాఠశాలలో బీఐఎస్ ట్రెజర్ హంట్ పోటీ

### విజేతలకు నగదు బహుమతులు అందజేత

కేవీబీపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త:

కేవీబీపురం ఆదర్శ పాఠశాలలో భారతీయ ప్రమాణాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రెజర్ హంట్ పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో నాణ్యతా ప్రమాణాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆలోచనా శక్తి, చురుకు దనాన్ని పెంపొందించేలా పోటీ సాగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1500, ద్వితీయ బహుమతిగా రూ.1000, తృతీయ బహుమతిగా రూ.750,నాలుగో బహుమతిగా రూ.250 నగదు బహుమతులు పాఠశాల ప్రిన్సిపాల్ కె.సౌజన్య అందించారు. కార్యక్రమంలో బీఐఎస్ మెంబరు ఎం.బత్తినయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు ట్రాక్టర్లు సీజ్ చేసిన మైన్స్ అధికారులు

నాగలాపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త:

నాగలాపురం మండలంలోని అరుణానది నుంచి అక్రమంగాఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లనుతిరుపతి జిల్లా మైన్స్ అధికారులు స్వాధీనం చేసుకుని నాగలాపురం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. మైన్స్ అధికారులు మాట్లాడుతూ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు కచ్చితంగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని తోలాలని ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లు లేకుండా ఇసుక తరలిస్తున్న పరిస్థితుల్లో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓం దక్షిణ కాళీ వారాహి అమ్మవారి శక్తి పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

పుత్తూరురూరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం, నగరి కన్నం మిట్టలోవెలసిన ఓం శ్రీ దక్షిణ కాళీ వారాహి అమ్మవారి శక్తిపీఠంలో ఈ నెల 10వ తేదీ నుంచి 20 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఓం శ్రీశ్రీ మోహన్ అమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. 10న శనివారం కలశ ప్రతిష్ట పూజ, 11న ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అలంకరణ, 12న సోమవారం సరస్వతీపూజ, 13న మంగళవారం మహాలక్ష్మిదేవి అలంకరణ, 14న బుధవారం శ్రీ దుర్గాదేవి, 15న గురువారం శ్రీ వారాహిదేవి అలంకరణ, 16న శుక్రవారం శ్రీ ఎల్లమ్మదేవి అలంకరణ, 17న శనివారం శ్రీ గాయత్రీదేవి అలంకరణ, 18న ఆదివారం ప్రత్యేందరి దేవి అలంకరణ, 19న సోమవారం శ్రీ దక్షిణ కాళికాదేవి అలంకరణ, 20న మంగళవారం మహా చండీ హోమం కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## వైకాపా శ్రేణుల్లో నూతన ఉత్సాహం...స్థానిక పోరుకు సైన్యం సిద్ధం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త : నిశ్శబ్దంగా ఉన్న శ్రీకాళహస్తి వైకాపాలో మళ్లీ జోష్ కనిపించిందని. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా పరుగులు తీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన క్యాడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశానికి భారీగా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. కేవలం సమావేశం మాత్రమే కాకుండా, పార్టీకి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు కార్డు అందజేసి గౌరవించడం విశేషంగా నిలిచిందన్నారు.ఈ సమావేశంలో మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం స్థానిక ఎన్నికలు కాదు, రెండు వేల ఇరవై తొమ్మిది విజయానికి సెమీఫైనల్ అన్నారు. ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో ప్రజల్లో ఉండే నాయకుడినే అభ్యర్థిగా నిలబెడతామని, గెలుపు బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతోందని, ఎవరూ భయపడవద్దని, కార్యకర్తలకు అండగా తాను ఎల్లప్పుడూ ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల సీనియర్ నాయకులు బర్రి సుదర్శన రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చెలికం నాగరాజు రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, యుగంధర్ రెడ్డి కందాటి, సురేంద్ర యాదవ్, గంగి రెడ్డి, భాను మూర్తి యాదవ్, వయ్యాల మనోహర్ రెడ్డి, నలుగురి రవి, సుబ్రమణ్యం, మునిరత్నం రెడ్డి, కృష్ణయ్య, రవీంద్ర రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుమోహన రెడ్డి, ముని రాజా, గురునాథంరెడ్డి, రామచంద్రయ్య, అంకయ్య, భానురెడ్డి,ప్రభోస్, మోదీరాజా, సురేష్, రామ చంద్రారెడ్డి, శివారెడ్డి, గుణ, శివ, జయకృష్ణ రెడ్డి, ఎల్లయ్య, రాజా రెడ్డి, తిరుపాల్ యాదవ్, మనోహర యాదవ్, దిలీప్ బంగారు, రంగయ్య, పోలిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చుక్కల మహేష్, నాగ భూషణం, డివి రమణ, మద్దిల ప్రకాష్, కోటి రాయల్, కిరణ్ రాయల్, శంకర్ యాదవ్, శివ ఈశ్వరయ్య, వెంకటరెడ్డి, కలివేలయ, ప్రసాద్ యాదవ్, అమర్ నాథ్‌రెడ్డి, పండయ్య యాదవ్, జయకృష్ణ, నక్క పెంచులయ్య, ప్రసాద్, శివ రాయల్, భాను ప్రకాష్‌రెడ్డి, ప్రభాకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అబాకస్‌లో విద్యార్థుల ప్రభంజనం




శ్రీకాళహస్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తి లిటిల్ మాస్టర్స్ విద్యార్థులు పతకాల పంట పండించారు. చెన్నైలో సెప్టెంబర్ 27న జరిగిన ఆమాట ఇంటర్నేషనల్ అబాకస్ పోటీల్లో శ్రీరామ్ నగర్ కాలనీలోని లిటిల్ మాస్టర్స్ ఇనిస్టిట్యూట్ నుండి 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అక్టోబర్ 3న వచ్చిన ఫలితాల్లో ఏకంగా 25 మంది ప్రథమ బహుమతులు సాధించి రికార్డు సృష్టించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 4న ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో బహుమతుల ప్రధానోత్సవం, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్పీబీఎస్ జెడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఛైర్మన్ మునికుమార్ మాట్లాడుతూ 8 ఏళ్లు పూర్తి చేసుకుని 9వ ఏట అడుగుపెడుతున్న సంస్థ విద్యార్థుల భవిష్యత్తుకు కట్టుబడి ఉంటుందన్నారు.

## బీసీ సాధికారతకు సిబియన్ రక్ష



శ్రీకాళహస్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన బీసీల సాధికారతకు సీఎం చంద్రబాబు రక్షగా నిలిచారని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. ఉమేష్ రావు అన్నారు. శ్రీకాళహస్తిలో జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీఆర్ సంకల్పంతో ఆవిర్భవించిన టీడీపీ బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. చంద్రబాబు 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 రిజర్వేషన్ తీసుకువచ్చి బీసీ నాయకత్వాన్ని విస్తరించారని కొనియాడారు. వైసీపీ అధినేత జగన్ రెడ్డి బీసీలపై ద్వేషంతో 34 రిజర్వేషన్ ను కోర్టుల్లో కేసులు వేయించి అడ్డుకున్నారని, తన హయాంలో దానిని 24 కి తగ్గించి సుమారు 16 వేల మంది బీసీలకు పదవులు దక్కకుండా ద్రోహం చేశారని ఆరోపించారు. అడ్డుకున్నా టీడీపీ 34 రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తుందని, తెలుగుదేశం అంటే బీసీలు, బీసీలంటే తెలుగుదేశం అనే బంధం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.యం.ఉమేష్ రావు, బీమాల భాస్కర్ ముదిరాజ్, వజ్రం కిషోర్, చిల్లకూరు మణి, గంగనపల్లి రమేష్, శంకరయ్య, సులేమాన్, వడ్డెర సంఘం నాయకుడు కృష్ణయ్య, శేఖర్, చెంగల్రాయలు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటేలో... పతకాల పంట



శ్రీకాళహస్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: నెల్లూరులో నిర్వహించిన ఐదవ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో శ్రీకాళహస్తి విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పదకొండేళ్ల లోపు, పద్నాలుగేళ్ల లోపు, పదిహేడేళ్ల లోపు, జూనియర్ మరియు సీనియర్ విభాగాల్లో కటా, కుమితె విభాగాల్లో పోటీలు జరిగాయి. శ్రీకాళహస్తి నుండి మొత్తం ఇరవై ముగ్గురు విద్యార్థులు పాల్గొని ఇరవై ఆరు పతకాలు సాధించారు. వాటిలో ఆరు బంగారు పతకాలు, తొమ్మిది వెండి పతకాలు, పదకొండు కాంస్య పతకాలు ఉన్నాయి. విజేతలకు తల్లిదండ్రులు, శిక్షకులు అభినందనలు తెలిపారు. శిక్షకులు రెన్షి ధనుష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ విజయం సాధించారు.

## ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ...పాదయాత్రలు




తొట్టంబేడు,అక్టోబర్ 5 ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు ప్రజలు సహకరించాలని సిఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి వారు తమ సిబ్బందితో కలిసి మండలంలోని మారుమూల గ్రామాల్లో చిట్టత్తూరు, బోనుపల్లి, కంచనపల్లి, కారాకొల్లు,తంగేళ్ళపాలెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. పోలింగ్‌కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటి వరకు ఉన్న సదుపాయాలు, గాలి వెలుతురు,నీరు సదుపాయాలున్నాయా? లేదా? అని పరిశీలించారు. ఎన్నికల అధికారులతో విద్యుత్ సరఫరాకు సంబంధించి పరిశీలించారు. ఎన్నికల్లో ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు చేయటానికి అనుకూల వాతావరణం కల్పించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రతి పోలింగ్ బూత్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని అయితే ప్రతి ఓటరు తప్పని సరిగా ఓటు వేయటానికి సహకరించాలని కోరారు.రెచ్చగొట్టి లబ్ధిపొందాలనుకుంటే చట్టం ఉక్కు పాదం మోపుతామని వివరించారు.పోలీసులకు సహకరించాలని సిఐ లక్ష్మీనారాయణ కోరారు.

## తప్పు చేశావు కాబట్టే...శిక్ష అనుభవిస్తున్నావు

**- టిఎన్‌టియుసి నాయకులు సూరి రాయల్, పసుపులేటి సురేష్**




తిరుపతి హెల్త్, అక్టోబర్ 5 ప్రభాతవార్త: తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జేబీ శ్రీనివాసుని ఉద్దేశించి తన పై తప్పుడు కేసులు పెట్టడం వలన 55 రోజులు జైల్లో ఉండవలసి వచ్చిందని, ఇవి ఉద్దేశపూర్వకంగానే తన పై కేసులు పెట్టారని చెప్పడం, అతని రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని, పసుపులేటి సురేష్ తప్పు చేశాడు కాబట్టే జైల్ జీవితం అనుభవించాడని టిఎన్‌టియుసి నాయకులు సూరి రాయల్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్ట్ మురళి హత్య కేసులో సాక్షిగా ఉన్న మల్లారపు చిన్న అనే వ్యక్తిని కోర్టు ఆవరణంలో పసుపులేటి సురేస్, వినయ్ కిడ్నాప్ చేసి, శ్రీకాళహస్తి నందు బంధిస్తే అతని భార్య పోలీసులను ఆశ్రయిస్తే పోలీస్‌లు కేసు నమోదు చేసి, ఎక్కడున్నాడో ట్రేస్ అవుట్ చేసి నీ పైన కిడ్నాప్ కేసు పెట్టి జైలుకు పంపించారు. అంతే గాని ఇందులో జెబి శ్రీనివాస్‌కి సంబంధం ఏంటి? అని సూరి రాయల్ ప్రశ్నించారు. జెబి శ్రీనివాస్ గుంటూరు నుంచి వస్తే, మీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి నందలూరు నుంచి వచ్చిన వ్యక్తి కదా! నీవు బయట నుంచి వచ్చిన వ్యక్తి పాదాలను నమస్కరిస్తూ శాలువాలు కప్పుకోలేదా? అని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి రౌడీలకు శాలువాల కప్పి తిరుపతి ప్రజలమీదకు పంపుతున్నాడని ఆరోపించారు. పసుపులేటి సురేష్ లాంటి వ్యక్తికి వైసీపీలో మీడియా ప్యానలిస్టు పదవి ఎందుకిచ్చారో వైసీపీ నాయకులకే అర్థం కాలేదన్నారు. నీవు నిజంగా రాష్ట్రస్థాయి నాయకుడే అయితే బెల్ట్ మురళి బాధితులకు నీవు న్యాయం చేయాలని,అలాగే ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న మీ వదినకు కూడా న్యాయం చేసి మాట్లాడాలన్నారు. బెల్టు మురళి కేసులో సాక్షి అయినటువంటి మల్లారపు చిన్న మాట్లాడుతూ తనను కోర్టు ఆవరణంలో వినయ్, పసుపులేటి సురేష్ కిడ్నాప్ చేసి కాళహస్తిలో బంధించారని, వినయ్, పసుపులేటి సురేష్ చెప్పిన విధంగానే సాక్ష్యం చెప్పాలని బెదిరించారని మల్లారపు చిన్న అన్నారు. కిడ్నాప్ ఆధారంగానే పోలీసులు కేసును సేదించి అతనిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి కోర్టుకు సరెండర్ చేశారన్నారు. ఆదివారం సాయంకాలం కూడా తన ఇంటి వద్ద కత్తులతో సుమారు ఏడుగురు రేక్కి నిర్వహించి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో ఝాన్సీ యాదవ్, కంబాల గోవిందు, ముని శంకరయ్య, లక్ష్మీనారాయణ, రామచంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను చేరబడుతున్న...ఆక్రమణదారులు



తొట్టంబేడు అక్టోబర్ 5 ప్రభాతవార్త: మండలంలోని చెరువులను ఆక్రమణ దారులు కబ్జాలకు పాల్పడుతున్నారు. ఆక్రమణ దారులు, మట్టి దందా చేసే ఘనులు చెరువులను ఆక్రమించుకుంటూ ఆయకట్టురైతుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. చెరువులు ఇరిగేష్ అధికారుల కళ్ళ ముందే అక్రమణలకు గురౌతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. దాంతో అయకట్టుదారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో వందలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ రైతన్నకు జీవనాధారంగా ఉన్న చేమూరు చెరువు కనుమరుగయ్యే పరిస్థితి చోటు చేసుకుంది. పెద్దల అక్రమ ఆక్రమణలు, రెవెన్యూ యంత్రాంగం సహాకారంతో మండలంలోని మూడు ప్రధాన చెరువులు రాతమారుతుంది.ఈ మేరకు చేమూరు రైతులు సోమవారం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ మేరకు ఆయకట్టుదారులు మాట్లాడుతూ మండలంలోని చేమూరు పంచాయతీ పరిధిలో చింతల చెరువు, రాయల చెరువు, ఎద్దల చెరువు అనే మూడు పెద్ద చెరువులు ఉన్నాయి. ఈ మూడు చెరువులపై సుమారు 500 ఎకరాలకు పైగా ఆయకట్టు ఆధారపడి ఉంది. గ్రామస్తుల కథనం ప్రకారం, చేమూరు, చియ్యవరం గ్రామాలకు చెందిన కొందరు బడాబాబులు ఈ చెరువులను చెరబడుతున్నారు. అందులో ఎద్దల చెరువును పూర్తిగా పూడ్చివేసి వ్యవసాయ భూమిగా మార్చేశారని, చింతల చెరువు, రాయల చెరువులలో సగానికి పైగా భూమిని ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ ఆక్రమణలపై గ్రామస్తులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టారు. అయితే సర్వే సరిగా జరగకుండా ఆక్రమణదారులు అడ్డుపడుతున్నారని, దీనికి రెవెన్యూ అధికారులు కూడా తలొగ్గుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, పెంచలయ్య, సీతారామయ్య, శంకరయ్య, జనార్ధన్, వెంకటయ్య, చిన్న పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇలగనూరులో నీటికి కట కట... ఖాళీ బిందెలతో ఆందోళన

తొట్టంబేడు అక్టోబర్ 5 ప్రభాతవార్త: ఎల్‌నీనో ప్రభావం క్రమంగా పెరుగుతుంది. సకాలంలో వర్షాలు కురవక పోవటంతో మంచినీటికి కట కట ఏర్పడుతుంది. ఈ వాతావరణంపై అధికారులు స్పందించక పోవటంతో ప్రజలు ఆందోళనలకు దిగుతున్నారు. ఓ వైపు ప్రభుత్వం మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తుండగా క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారింది. తొట్టంబేడు మండలంలోని ఇలగనూరు గ్రామంలో మంచినీటి మోటారు చెడిపోయి వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన మంచినీటి మోటారు వారం రోజుల క్రితం చెడిపోయింది. దీంతో గ్రామానికి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఈ విషయాన్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని గ్రామస్తులు వాపోతున్నారు.తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు కిలోమీటర్ల దూరం వెళ్లి బిందెలతో నీరు మోసుకురావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి వెంటనే నూతన మోటారును ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఇలగనూరు గ్రామస్తులు తెలిపారు.

## సిపిఎంచే ఇంటి స్థలాల కోసం ధర్నా



బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబర్ 5 ప్రభాతవార్త: నిరుపేదలైన అర్హత కలిగిన పేదవారికి ఇంటి స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు సోమవారం సిపిఎం నాయకులు నలుగురి రమణయ్య, బాల గురవయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వెస్ట్ వర్తూరు, కారణం మిట్ట, కాటూరు, నేర్పాకోట, వి ఎస్ పురం గ్రామ పంచాయతీలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి చంద్రన్న పక్కా గృహాలను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలతోనే ప్రజాసేవ



శ్రీకాళహస్తి అక్టోబర్ 5 ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడమే తమ ప్రధాన లక్ష్యమని శ్రీకాళహస్తి నియోజక వర్గ జనసేన నాయకులు స్పష్టం చేశారు.పార్టీ బలోపేతం కోసం అందరం సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. సోమవారం పట్టణంలోని జనసేన నాయకులు సత్రవాడ ప్రవీణ్ తన కార్యాలయంలో క్రియశీల కార్యకర్తల సమావేశంలో నియోజక వర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్దితి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు.పార్టీలోని యువరక్తాని ఆహ్వానించారు.ఈ సందర్భంగా సత్రవాడ ప్రవీణ్ మాట్లాడుతూ జనసేనాని అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న పోరాటం ఆయన అవలంబిస్తున్న నిజాయితీ రాజకీయాలే తమకు స్ఫూర్తి అని ఆయన అన్నారు.జనసేన జెండా నీడలో జనసేనాని అడుగుజాడల్లో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుదాం వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం ప్రజల కోసం పనిచేయాలని జనసేన ఐక్యతే మన బలం అని ఆయన పిలుపునిచ్చారు.ఈ మేరకు ప్రతి వార్డులో ప్రతి గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని నాయకులు తీర్మానించారు.ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు డైరక్టర్ కవిత,యువనాయకులు కిరణ్,కొత్తపేట సాయి, కళ్యాణ్‌రామ్, సుజిత్ యాదవ్, షేక్.రెహ్మాన్, కిరణ్ యాదవ్ సంతోష్‌కుమార్ యాదవ్, అరుణ్, కిషోర్‌రెడ్డి, చైతన్య, మౌళి, జగదీష్, తారు ఈశ్వర్, తేజ, మోక్ష లు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



శ్రీకాళహస్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: ఈ నె 10,11 సూళ్ళురుపేట వేదికగా జరిగే సిఐటియూ అనుబంధ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ పిలుపునిచ్చారు.స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం మహాసభల గోడపత్రికలను కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వాణి శ్రీ మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల కూటమి ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తోందన్నారు.కనీస వేతనం 26 వేలు గ్రాట్యూటి అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నేతలు రాజేశ్వరి, రేవతి, శ్యామల, మునికుమారి, స్వరూపారాణి, సిఐటియూ జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం.బాలసుబ్రమణ్యం,అంగేరి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జరిమాన

శ్రీకాళహస్తి,అక్టోబర్ 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి రూరల్ పోలీసుల పరిధిలో మద్యం సేవించి ట్రాక్టర్లు నడిపిన ఇద్దరిని అరెస్టు చేయగా కోర్టు వారికి జరిమాన విధించినట్లు రూరల్ సిఐ ఇబ్రహీం సోమవారం తెలిపారు.శ్రీకాళహస్తి పరిధిలో గస్తీ ముమ్మరం చేసినట్లు వివరించారు. ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడిపిప్రమాదాలకు గురౌతున్నారు. ఈ మేరకు రాత్రి గస్తీ సందర్భంగా ఇద్దరు వ్యక్తులుమదనయం సేవించి ట్రాక్టర్ నడుపుతుండగా అదుపులో తీసుకొని కోర్టుకు హాజరు పరచగాఒక్కొక్కరికి రూ 17,500 చొప్పున జరిమాన విధించారు. అలాగే మద్యం సేవించి లారీ నడిపిన మరో డ్రైవర్‌కు రూ.10,500లు జరిమాన విధించినట్లు సిఐ తెలిపారు. ముగ్గురిని సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా జరిమానాలు విధించారు.డ్రంక్ అండ్‌డ్రైవ్‌కు పాల్పడే వారిపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నామని సిఐ ఇబ్రహీం వివరించారు.ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



ఏర్పేడు అక్టోబర్ 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు పాల్గొన్నారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా నాగరాజ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశినేని సుబ్రహ్మణ్యం, గుణా యాదవ్, రాచేటి సుబ్రహ్మణ్యం, వై.మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



శ్రీకాళహస్తి రూరల్,అక్టోబర్ 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వర సమాచార మరియు నిర్వహణ శాస్త్రాల సంస్థ (స్కిమ్స్) కళాశాలలో ఎంబీఏ ఎంసీఏ తరగతుల ప్రారంభ వేడుక, దిశా నిర్దేశ కార్యక్రమంతో పాటు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆసియా క్రీడల్లో బంగారు, వెండి పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచిన నాయుడుపేటకు చెందిన 19 ఏళ్ల యువకుడు తిరుమూరుగణేష్ మణిరత్నం తండ్రి తిరుమూరు హరి ప్రసాద్ ను విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథి వైద్యులు ఎం. రఘురాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వృత్తి విద్యా మార్గాలైన ఎంబీఏ, ఎంసీఏ లను నైపుణ్యంతో పూర్తి చేస్తే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కళాశాల ప్రతినిధి మిద్దెల హరి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నందున ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. స్కై కళాశాల ప్రధానాచార్యులు ఎ. శ్రీకుమార్ మాట్లాడుతూ అంశంపై పట్టుతో శ్రద్ధగా చదివితేనే ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించగలమని సూచించారు. కళాశాల ప్రధానాచార్యురాలు వైద్యురాలు గీతాదేవి మాట్లాడుతూ ఎంబీఏ, ఎంసీఏ మార్గాల ప్రాముఖ్యత, విద్యార్థుల భవిష్యత్తు అవకాశాలు, కళాశాల లక్ష్యం, దృష్టి, నడవడిక నియమాల గురించి వివరించారు.

## ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన



శ్రీకాళహస్తి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: మూఢ నమ్మకంతో గంగలపూడి దళితుల దారిని అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి డిమాండ్ చేశారు. సోమవారం బాధితులతో కలిసి స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ, శ్రీకాళహస్తి గ్రామీణ మండలం గంగలపూడిలో 15 ఏళ్ల క్రితం 70 దళిత కుటుంబాలకు నూతన కాలనీ నిర్మించారని గుర్తు చేశారు. అయితే నాలుగో వీధికి ఎదురుగా బీసీ కాలనీలో నివాసం ఉంటున్న ఓ అగ్రకులస్తుడు తనకు వీధి పోటు ఉందనే మూఢ నమ్మకంతో పేడ దిబ్బను పోసి దారిని మూసేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## గ్రామాల్లో వెలగనివీధి దీపాలు



శ్రీకాళహస్తి రూరల్ అక్టోబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని సుబ్బా నాయుడు కండ్రిగ గ్రామానికి వెళ్లే దారిలో వీధి దీపాలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై ఇప్పటికే పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని, దీంతో సోమ వారం జనసేన నాయకులు శ్రీకాళహస్తి ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు జయప్రకాష్ మాట్లాడుతూ, ఒక గ్రామానికి వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా ఇంత కష్టపడాల్సి రావడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, డిల్లీబాబు, జయసూర్య, బద్రి, చిరంజీవి, రఘు, రాఘవ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డ వారసులకు మేయర్ పదవి ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్‌కు తాళ్లపాక దాము విజ్ఞప్తి**

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 5 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసులైన దళిత బిడ్డలమైన మాకు తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి ఇవ్వాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాళ్లపాక దాము జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్లోని పిజిఆర్‌ఎస్‌లో కలెక్టర్‌ని కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లపాక దాము మీడియాతో మాట్లాడుతూ రెడ్డి, కమ్మ, యాదవ, బలిజ జాతులు కంటే దళిత జాతి తక్కువేమీ కాదని, దళిత బిడ్డలమైన మాకు తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి ఇవ్వాలన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన గత 160 సంవత్సరాల నుండి దళిత బిడ్డలకు ఎటువంటి న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత జాతిని పట్టించుకున్న ప్రభుత్వాలే భవిష్యత్తులో మనుగడలో ఉంటాయని లేకుంటే కాలగర్భంలో కలిసిపోతాయి అన్న విషయాన్ని అన్ని ప్రభుత్వాలు గుర్తించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ సి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పి. చెంగల్ రాయులు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్ ధనుంజయులు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జయరాం, ఎం మురగయ్య, తాళ్లపాక ఉదయ్, ఓటేరు సర్పంచ్ కిరణ్, హేమంత్, మురళి, కిషోర్, ఎస్సీ ఎస్టీ దళిత డెవలప్మెంట్ సర్వీసెస్ సొసైటీ ఏపీ రాష్ట్ర చైర్మన్ జయచంద్ర, జై భీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పవర్ పి రామచంద్ర, అంబేద్కర్ వారసుడు బిట్టు పవన్ కుమార్, దళిత సంఘాల నేతలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.